



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 21 నవంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


నాణ్యమైన బొగ్గు ద్వారానే

## ఉత్పత్తి సాధ్యం

**అసెంబ్లీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రవికుమార్**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** నాణ్యమైన బొగ్గు వాడకం ద్వారానే పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని అసెంబ్లీ కమిటీ చైర్మన్ ఆముదాల వలస ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని డాక్టర్ ఎం.వి.ఆర్ రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని అసెంబ్లీ కమిటీ బృందం బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు, పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, రాయలసీమ ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి లతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తొలిత పరిశ్రమలోని పలు ..మిగతా 2పేజీలో

నేరాల నియంత్రణకు

## సీసీ కెమెరాల ఏర్పాటు

**రాయలసీమ డిఐజి కోయ ప్రవీణ్**



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరమని రాయలసీమ డిఐజి కోయ ప్రవీణ్ సూచించారు. మైదుకూరు పట్టణంలోని వివిధ ప్రదాన కూడలీలో 40 ప్రాంతాలల్లో 80 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా సిసి కెమెరాల పర్యవేక్షణను డిఎస్పి కార్యాలయం కామాండ్ కంట్రోల్ రూంను డిఐజి కోయ ప్రవీణ్, ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌లు కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ..మిగతా 2పేజీలో



# ఫ్యాన్‌కు.. రిపేర్లు!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

- పని చేయనివారికి.. వివాదాలకు చెక్
- కొత్తవారికి అవకాశం
- నియోజక వర్గ ఇంఛార్జిలపైనే ప్రధాన ఫోకస్
- తాజాగా.. జమ్మలమడుగు నియోజక వర్గ ఇంఛార్జిగా ఎమ్మెల్సీ పీఆర్ నియామకం..
- మైదుకూరు, బద్వేల్‌పై వైయస్ జగన్ కసరత్తు
- మైదుకూరు తెరపైకి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్
- ఇంఛార్జి వ్యవహారంపై బద్వేల్ నేతల అభిప్రాయం తెలుసుకున్న అధిష్టానం
- కానీ, ఇంకా ఎటూ తేల్చని అధినేత

**వైసీపీ అధినేత వైయస్.జగన్‌మోహన్ రెడ్డి పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తున్నారు. ఫుల్ ఫోకస్ పెట్టారు. బూత్ లెవెల్ నుంచి కీలకమైన సీఈసీ కమిటీల వరకు అన్నీ స్వయంగా ఆయనే పర్యవేక్షిస్తున్నారు. పార్టీ కోసం కష్టించేవారికి అవకాశాలు కల్పిస్తున్నారు. అన్ని స్థాయిల్లో నేతలతో రివ్యూలు నిర్వహిస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. జిల్లా అధ్యక్షులు.. పరిశీలకులతో నేరుగా మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితిని తెలుసుకుంటున్నారు. అందులో భాగంగానే సొంత జిల్లా కడపపై వైయస్.జగన్ ప్రత్యేక దృష్టి సారించారు. నియోజక వర్గ ఇంఛార్జిలుగా కొత్తవారికి బాధ్యతలు కట్టబెడుతున్నారు. తాజాగా జమ్మలమడుగు ఇంఛార్జిగా ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డిని నియమించారు. అదేవిధంగా మైదుకూరు, బద్వేల్ నియోజక వర్గాలపై జగన్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.**

**ఈ రెండు ప్రాంతాల్లో కూడా ఫ్యాన్‌కు రిపేర్లు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ ఇంఛార్జులుగా కొత్తవారి పేర్లు వినిపిస్తున్నాయి.**





**మైదుకూరు, బద్వేల్‌పై కసరత్తు?..**

జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఫ్యాన్‌కు రిపేర్లు చేస్తూ వస్తున్న అధినేత వైయస్.జగన్ మైదుకూరు, బద్వేల్‌పై కూడా కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం.







ఎన్నికల తర్వాత పార్టీపైనే ఫుల్ ఫోకస్ చేసిన వైసీపీ అధినేత జగన్ ఈ ఏడాదిన్నర కాలంలో పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తూ వస్తున్నారు. బూత్ లెవెల్ నుంచి కీలకమైన పార్టీ సెంట్రల్ కమిటీల నియామకాల వరకు అన్నీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ నెలలో బూత్ లెవెల్ కమిటీల నియామకాలు కూడా పూర్తయితే పార్టీ సభ్యత్వాలపై దృష్టి సారించే అవకాశం ఉందంటున్నాయి పార్టీ వర్గాలు. ఈలోపు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జీల పనితీరుపైనే జగన్ ఫుల్ ఫోకస్ పెట్టారని సమాచారం. ఎప్పటికప్పుడు ఇంచార్జుల పనితీరును గమనించడంతో పాటు జిల్లా అధ్యక్షులతో రివ్యూలు చేస్తున్నారు.

ఏదిఏమైనప్పటికీ పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టిన జగన్ స్థానిక పోరుకు సిద్ధమవుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది.

2 పేజీలో

పటేల్ స్ఫూర్తితోనే..

## మోదీ పరిపాలన

**ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

**మై భారత్ ఆధ్వర్యంలో కడపలో ర్యాలీ**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వంకు చెందిన మై భారత్ కడప ఆధ్వర్యంలో సర్దార్ @ 150 పాదయాత్ర గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు విచ్చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితోనే కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు దేశ ఐక్యతను సమగ్రతను సామరస్యాన్ని పెంపొందించేలా పాలన చేస్తున్నారన్నారు. పటేల్ చొరవతోనే భారతదేశం ఐకమత్యంగా ఉందన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ నేటి యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి ప్రధాత ..మిగతా 2పేజీలో

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్..

## ఆత్మహత్య



**పులివెందుల, మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు రోడ్డులో ఉన్న జేఎన్టీయూ కళాశాల క్వార్టర్స్‌ల గురువారం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పర్వీన్ అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. కడపకు చెందిన టిప్పు సుల్తాన్‌తో గత కొన్ని సంవత్సరాలు క్రితం పర్వీన్ అనే మహిళకు వివాహం జరిగింది. పర్వీన్ అనే మహిళ హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ..మిగతా 2పేజీలో

ఉల్లి పంటలో ఉత్పాదకతపై

## రైతులకు అవగాహన

**ఢిల్లీ వ్యవసాయ శాఖ అధికారులు ఉల్లి పంటను పరిశీలన**

**బి. జె. బ్రహ్మ ,మనోజ్, రాజీవ్ కుమార్**

6లో



# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగం చేస్తుంది. పర్వీన్ సోదరి అయినా తాజ్ మహభూబి పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో ప్రొఫెసర్గా పనిచేస్తుంది. ఆమెను చూసేందుకు బుధవారం ఉదయం పులివెందులకు వచ్చిన పర్వీన్ భార్యాభర్తల గొడవలు వల్ల గురువారం జేఎన్టీయూలోని క్వార్టర్స్‌లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై సుభాన్ తెలిపారు.

# నాణ్యమైన బొగ్గు ద్వారానే ఉత్పత్తి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)



విభాగాలను పరిశీలించారు. అనంతరం పరిశ్రమ చాంబర్‌లో అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ నాణ్యమైన బొగ్గు సరఫరా లో కొన్ని అవంతరాలు నెలకొన్నాయని గుర్తు చేశారు. నిజానికి తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనుల ద్వారా నాణ్యమైన బొగ్గు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా పరిశ్రమకు మేలు జరిగేలా చూడాల్సి ఉందన్నారు. ఫ్లయాస్ సక్రమంగా బయటకి తరలించడం ద్వారా రాబడి పెంచుకునే మార్గాలను మరింత అన్వేషించాలని సూచించారు. పరిశ్రమలోనే ఉద్యోగుల కార్మికుల సమస్యలను ఆలకించామని పేర్కొన్నారు. మొత్తంగా పరిశ్రమలలోని లోపాలను గుర్తించి ఒక నివేదికను రూపొందించి అసెంబ్లీ స్పీకర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు ప్రభుత్వం నివేదికను పరిశీలించి తగు చర్యలు చేపట్టడం ద్వారా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే గండికోట పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కూడా తాము సలహాలు ప్రభుత్వానికి ఇచ్చే నివేదికలో పొందుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, పరిశ్రమ సిఈ వాసుదేవరావు, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కృష్ణయ్య, తహసిల్దార్ శోభన్ బాబు, విజిలెన్స్ సిఐ నారాయణ యాదవ్ కలమల్ల ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి, ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కలమల్ల గ్రామ సమస్యలు పరిష్కరించాలి-కలమల్ల గ్రామ ప్రజలు**

కలమల్ల గ్రామంలో వాయు, నీటి ధ్వని కాలుష్యంపై పర్యావరణ ప్రమాణాలను సమగ్రంగా అమలుపరిచి ప్రజల ఆరోగ్యాన్ని రక్షణ నివ్వాలని కలమల్ల గ్రామ సమస్యను పరిష్కరించాలని కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రవి కుమార్‌కు గ్రామ ప్రజలు ఓ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రవికుమార్ తో జెన్కో అధికారులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆర్టిపిపి నుండి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించేలా చూడాలని ఆయనను కోరారు. కలమల్ల గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామంలోని ప్రజలకి వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన మందులు అందజేయాలని కోరారు.

# నూతన అక్రిడిటేషన్‌ల రిజిస్ట్రేషన్ దరఖాస్తులకు ఆహ్వానం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** 2026-27 సం. సంబందించి జిల్లాలో... అర్హత కలిగి వున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన అక్రిడిటేషన్ల కొరకు ఆన్ లైన్ వెబ్ సైట్ https://mediarelations.ap.gov.in ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బి.పద్మజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ ప్రక్రియ రెండు దశల్లో ఉంటుందని మొదటి దశలో పాత్రికేయులు పై ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా తమ పేరు, డెసిగ్నేషన్, ఈమెయిల్ అడ్రస్, ఆధార్ నెంబరు, పాస్వర్డ్, ఫోన్ నెంబర్ నమోదు చేసి ఓటిపి ఎంటర్ చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. తదుపరి రెండవ దశలో పాత్రికేయులు ఫోన్ నెంబరు, పాస్వర్డ్‌తో లాగిన్ అయ్యి తమ పూర్తి వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆ తదుపరి అప్లోడ్ చేసిన సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి మరియు జిరాక్స్ కాపీలను, దరఖాస్తు ప్రతిని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, కార్యాలయంలో అందజేయాలనీ తెలిపారు. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మీడియా మిత్రులకు కోరడమైనదనీ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఫ్యాన్‌కు రిపేర్లు!

(మొదటి పేజీ తరువాయి)

వారి నుంచి తీసుకున్న సమాచారంతో పాటు తాను ప్రత్యేక సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకుంటూ క్రాస్ చెక్ చేసుకుంటూ వస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఇంచార్జుల పనితీరుపై ఇంటర్నల్ సర్వేలు పూర్తి చేసినట్లు సమాచారం. చాలా చోట్ల ఇంచార్జిల పనితీరు మీద పెద్ద ఎత్తున ఫిర్యాదులు ఉన్నాయని జగన్‌కు అర్థమైంది. క్యాడర్ తో మమేకం కాకపోవడం.. పార్టీ గురించి పెద్దగా పట్టించుకోకపోవడం వంటి వాటి మీద జగన్ సీరియస్ గానే ఉన్నట్లు తెలిసింది. అందులో భాగంగా ఇంఛార్జిలను మార్పు చేస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో సొంత జిల్లా కడపపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. పార్టీ ఎక్కడా బలహీనపడకుండా.. క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కడప నియోజక వర్గ ఇంఛార్జిగా మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాకు పూర్తిస్థాయి బాధ్యతలు కట్టబెట్టారు. కడపలో మూడు ముక్కలాటకు చెక్‌పెట్టారు. కీలక నేతలైన కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి.రవీంధ్రనాథ్‌రెడ్డికి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. మరో నేత మాజీ మేయర్ కె.సురేష్‌బాబుకు అన్నమయ్య జిల్లా బాధ్యతలు కట్టబెట్టారు. వీరివురికి కడపపై పెత్తనం తప్పించి బాధ్యతలు పూర్తిగా అంజాద్‌కే అప్పగించినట్లయింది. ఇక కమలాపురం ఇంఛార్జిగా జడ్పీటీసీ నరేన్‌రామాంజుల రెడ్డికి అప్పగించడంతో ఆయన తనపనితాను చేసుకుపోతున్నారు. ప్రొద్దుటూరు బాధ్యలుగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికే కట్టబెట్టి పార్టీ వాయిస్ వినిపించే అధికార ప్రతినిధిగా కూడా అవకాశం కల్పించారు. దీంతో ఆయన దూకుడుమీదున్నారు.

**తాజాగా జమ్మలమడుగు బాధ్యతలు పీఆర్‌కే..**

జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డిల మధ్య విబేధాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధినేత జగన్ స్వయంగా సర్ధిచెప్పినా ఫలితం లేకపోయింది. ఇరువురి మధ్య ఆధిపత్యపోరు సాగుతూనే ఉంది. అయితే ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ నష్టపోవలసి వస్తుందని భావించిన జగన్ జమ్మలమడుగు నేతలతో తాజాగా సమావేశమయ్యారు. ఇక నుంచి జమ్మలమడుగు బాధ్యతలు పూర్తిగా రామసుబ్బారెడ్డి చూస్తారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆయనే పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తారని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌ను పార్టీ సీఈసీ సభ్యులుగా నియమించడంతో పాటు వైసీపీ ప్రభుత్వం వస్తే ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని చెప్పినట్లు సమాచారం. ఆ మేరకు పార్టీ కేంద్ర కమిటీ ప్రకటన విడుదల చేసింది. దీనిపై మాజీ ఎమ్మెల్యే సుధీర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి జమ్మలమడుగు పార్టీ వ్యవహార బాధ్యతలన్ని ఎమ్మెల్సీ పీఆర్ పర్యవేక్షిస్తారు.

**మైదుకూరు, బద్వేల్‌పై కసరత్తు?..**

జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఫ్యాన్‌కు రిపేర్లు చేస్తూ వస్తున్న అధినేత వైయస్.జగన్ మైదుకూరు, బద్వేల్‌పై కూడా కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. మైదుకూరు బాధ్యతలు ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే, పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ ఎస్.రఘురామిరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. రఘురామిరెడ్డి యువకుడిలా పరుగులు పెడుతున్నా ఆయనను మరింత కష్టపెట్టేందుకు పార్టీ అధిష్టానం సిద్ధంగా లేదు. ఈ క్రమంలో మైదుకూరు బాధ్యతలు మరోనేతకు అప్పగించే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అదే జరిగితే ఇదే నియోజక వర్గానికి చెందిన జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డికి దక్కుతుందని అంతా భావించారు. కానీ అనుహ్యంగా వైసీపీ ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ తెరపైకి వచ్చారు. ఆయన కూడా ఇదే నియోజక వర్గం.. బీసీ సమాజిక వర్గానికి చెందిన వారు కావడంతో అధినేత జగన్ ఆయన పేరును పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో ఈ నియోజక వర్గ నేతలతో జగన్ ప్రత్యేక సమావేశమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఈ నేపథ్యంలోనే బద్వేల్‌పై కూడా చర్చ సాగుతోంది. ఇక్కడ ఎమ్మెల్యేగా డాక్టర్ దాసరి సుధా కొనసాగుతున్నారు. పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతలు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి చూస్తున్నారు. అయితే, ఆయన బావమర్ది కాశీనాయన మండలానికి చెందిన విశ్వనాథరెడ్డితో విభేదాలున్నాయి. వీరిద్దరి మధ్య వివాదం అధినేత జగన్‌కు తలనొప్పిగా మారింది. దీంతో రాజీమార్గంగా నియోజక వర్గంలోని కొన్ని మండలాల బాధ్యతలు విశ్వనాథరెడ్డికి అప్పగించారు. దీంతో రెండు వర్గాలు పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూపోతున్నారు. ప్రస్తుతం నియోజక వర్గ ఇంఛార్జుల మార్పుపై దృష్టి సారించి వచ్చే స్థానిక ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేస్తున్న జగన్ బద్వేల్‌పై కూడా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇటీవలే ఇరువురితో జగన్ సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నట్లు తెలుస్తోంది. గోవిందరెడ్డిని కొనసాగిస్తారా?.. విశ్వనాథరెడ్డికి అవకాశం కల్పిస్తారా? అనేది సస్పెన్స్‌గా మారింది. ఏదిఏమైనప్పటికీ పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టిన జగన్ స్థానిక పోరుకు సిద్ధమవుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనల్లో నిందితుల కదలికలను గమనించి కేసులను త్వరగా ఛేదించవచ్చన్నారు. మైదుకూరు పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు 20లక్షల రూపాయల విరాళం అందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను డిఐజి కోయ ప్రవీణ్, ఎస్పి నచ్చికేత్ విశ్వనాథ్ అభినందించారు. అంతకు ముందు డిఐజికి ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, ఎస్పి నచ్చికేత్ విశ్వనాథ్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ ఉన్నతాధికారులు, రాయలసీమ డిఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్, శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ల చేతుల మీదుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తనకు గెలుపును అందించిన పట్టణవాసుల భద్రత కోసం(కమాండ్ కంట్రోల్ రూమ్) 20లక్షల రూపాయల తన సొంత డబ్బులు కేటాయించడం నా భాధ్యతగా భావిస్తున్నానని సవినయంగా తెలిపారు. నాడు 2014-2019లో తెలుగు దేశం ఇంచార్జ్‌గా వున్న సమయంలో అప్పటి డీఎస్పీ బి. శ్రీనివాసులు అభ్యర్ధన మేరకు ఆయన తన సొంత నిధులతో కార్యాలయానికి అవసరమైన ఛాంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే పట్టణంలోని పోలీస్ కార్యాలయాన్ని కూడ నూతనంగా నిర్మించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు ధైర్యంగా ప్రశాంతంగా జీవనం సాగించాలన్నదే నా కోరిక అని అందుకోసం నావంతు సహాయ సహకారం అందించడం శాసనసభ్యుడిగా నా కర్తవ్యం అని తెలిపారు. డిఐజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టెక్నాలజీ వాడడంలో పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతుందని తెలిపారు.



డిపార్ట్మెంట్ నినాదం “ఇన్విసిబుల్ పోలీస్ - విసిబుల్ పోలీసింగ్” అంటే పోలీస్ కనిపించకున్న తన డ్యూటీ కనిపిస్తే చాలని ఆ విధంగా కమాండ్ కంట్రోల్ కార్యాలయం నుండి పట్టణం మొత్తాన్ని డేగ కళ్ళతో పహారా కాస్తుంటారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన 25లక్షల నిధులను తన కష్టార్జితాన్ని కేటాయించి పోలీస్ డిపార్ట్మెంట్‌కు సహకరించినందుకు గౌరవ శాసన సభ్యులు సుధాకర్ యాదవ్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల పనితీరును గమనించి ఈ మొత్తం కార్యక్రమాన్ని దగ్గరుండి పూర్తి చేసిన డిఎస్పీ రాజేంద్రనాథ్, పట్టణ సిఐ కె. రమణారెడ్డి, ఎస్సై చిరంజీవులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు ఇతర అధికారులు పోలీస్ యంత్రాంగం కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పటేల్ స్ఫూర్తితోనే మోదీ పరిపాలన

(మొదటి పేజీ తరువాయి)

అని కొనియాడారు. భారతదేశం ఐక్యమత్తంగా ఉండాలన్నదే పటేల్ స్వప్నం అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేకా కుండా మై భారత్ తరపున గ్రామాల్లో పనిచేసే యువజన సంఘాలకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.స్థానిక కలెక్టరేట్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు సుమారు 600 మంది యువత అతిథులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. దారి పొడవునా దేశ సమైక్యతను చాటేలా నినాదాలు చేశారు .ఈ కార్యక్రమానికి మై భారత్ కడ ప జిల్లా యువజన అధికారి బి. ప్రదీప్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, మై భారత్ గణంకాధికారి ఎం.సి బాబు రెడ్డి, పెయిడ్ అధ్యక్షులు కె.నాగేశ్వర్ రెడ్డి, క్యాట్ టెక్నికల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సి. రవీంద్రారెడ్డి, యువ చైతన్య యువ జన సేవా సంఘం అధ్యక్షులు మన్యం చలపతిరావు, బాలకృష్ణ యాదవ్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు: వైసీపీ నాయకులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని భాకరాపురం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆదినారాయణ రెడ్డికి అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి లేదు అని, రాష్ట్రం లో ఎన్ని రాజకీయ పార్టీలు ఉంటే అన్ని పార్టీల కండువాలు మార్చిన ఊసరవెల్లివి నువ్వు అని వైసీపీ నాయకులు నిప్పులు చెరిగారు. అవినాష్ రెడ్డి గురించి నువ్వు మాట్లాడటం సిగ్గు చేటు అని, నువ్వు సూది నారాయణ రెడ్డివా లేక సుత్తి నారాయణ రెడ్డివా అంటూ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ధ్వజమెత్తారు. భూపేష్ రెడ్డికి ఇచ్చే విలువ కూటమి ప్రభుత్వం నీకు ఇవ్వడం లేదనే ఆవేశంలో పిచ్చి పట్టి కారు కూతలు కూస్తున్నావని, వై.యస్. భారతి గురించి పదేపదే విషపు కూతలు కూస్తే చరిత్ర హీనుడిగా అయిపోతావు అంటూ హెచ్చరించారు. ఆదినారాయణ రెడ్డికి తస్మాత్ జాగ్రత్త అంటూ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప బహిరంగ హెచ్చరిక చేశారు. ఆర్టీపీపీ ఫ్లయాష్, అదానీ, సెయిల్ కంపెనీలలో మోటార్లు, జనరేటర్ దొంగతనాలు, తాళ్ళ ప్రొద్దటూరు లో పోలీస్ స్టేషన్‌కు కేటాయించిన కోట్ల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేయడం, పలు సిమెంట్ ఫ్యాక్టరీలలో మరియు కాంట్రాక్టర్‌ల దగ్గర నువ్వు, నిఅనుచరులు దందాలకు, కమిషన్‌ల కోసం కక్కుర్తి పడి దాడులు చేయడం ఎవరికీ తెలియదు అని అనుకుంటున్నావా అంటూ ఎద్దేవా చేశారు. ఇంతటి దిగజారుడు పనులు చేసే నీకు అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఉందా అంటూ వైసీపీ నాయకుడు హేమాద్రి రెడ్డి ప్రశ్నించారు. పులివెందుల ప్రజల గురించి, పులివెందుల ప్రాంతం గురించి పదే పదే హేళనగా మాట్లాడే నువ్వు మొన్న ర్యాలీకి వచ్చిన జనాన్ని చూసి భయంతో పులివెందుల వాళ్ళు మంచి వాళ్ళు గొప్పవాళ్ళు అంటూ యూ టర్న్ రాజకీయాలు చేస్తున్నావని ఎద్దేవా చేశారు. వైయస్ కుటుంబం, పులివెందుల ప్రజలు వేరు వేరు కాదని, నీకు దమ్ము లేకనే పులివెందుల ప్రజలను బూతుల్లోకి రానీకుండా, ప్రజల ఓట్లు దొంగలించి జడ్పీటీసీ గెలిచామని సంబరాలు చేసుకున్నారని, ఇలాంటి గెలుపు ఎందుకని అవమానాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సారి వచ్చే ఎన్నికల్లో పులివెందుల ప్రజలు మీకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ చూసి పులివెందులలో అడుగు పెట్టడమే కాదు పులివెందుల పేరు ఎత్తాలన్న భయపడే విధంగా గుణపాఠం కచ్చితంగా చెప్తామని వైసీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైసీపీ పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర రెడ్డి, వైసీపీ నాయకులు హేమాద్రి రెడ్డి, పార్నపల్లె కిషోర్, రిషికేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి
### డాక్టర్ సాయి చరితా రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** కుష్టి వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ సాయి చరితారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామం లో జిల్లా పరిషత్ పాఠశాలలో కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టి వ్యాధి మైకో బ్యాక్టీరియా అనే సూచన క్రిమి వల్ల చర్మానికి నరాలకు వచ్చే వ్యాధి అని అన్నారు. వ్యాధిగ్రస్తుడు తుమ్మటం తగ్గటం వలన వ్యాప్తి చెందుతుందని ఈ లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఐదు సంవత్సరాలు పడుతుందని తెలిపారు. అంగవైకల్యం రాకుండా మల్టీ డ్రగ్ ట్రీట్మెంట్ ద్వారా చికిత్స ఉందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి నాగ మునిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పద్మనాభయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, కమ్యూనిటీ హెల్త్ అధికారిని పార్వతమ్మ, హెల్త్ సూపర్వైజర్ రవిశంకర్ రెడ్డి, సచివాలయ ఆరోగ్య కార్యకర్త గంగాభవాని, ఏం ఎల్ హెచ్ పి శోభారాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైవీ.యూ.డిగ్రీ పరీక్షల తనిఖీ.. ముగ్గురు డీ బార్



**వై.వి.యూ, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలను హైపర్ కమిటీ ఆకస్మికంగా తనిఖీ చేశారు రెండు కేంద్రాలలో ముగ్గురు విద్యార్థులను డీ బార్ చేశారు. విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. ఎస్.వి. కృష్ణారావు, హైపవర్ కమిటీ సభ్యులు ఆచార్య మాధవి, ఆచార్య రియాజున్నీసా సుండు పల్లెలోని వీరభద్ర డిగ్రీ కళాశాలలో ఒకరిని డిబారు చేయగా, పుల్లారెడ్డి పేట ఎస్.ఎల్.ఎస్ డిగ్రీ కళాశాలలో ఇద్దరిని ఆచార్య కట్టా వెంకటేశ్వర్లు డిబార్ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య కె.ఎస్.వి. కృష్ణారావు, మాట్లాడుతూ అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాలో 55 పరీక్షా కేంద్రాలలో 16, 887మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలకు అబ్జర్వర్ల ను పంపామని, హైపర్ కమిటీలు ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారన్నారు.

## ఎమ్మెల్సీకి "కోటి సంతకాల సేకరణ" పుస్తకాలు అందజేత



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం, బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం సంబంధించిన 9 పంచాయతీల సంతకాల పుస్తకాలను మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, జెకె తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అలింకో ఉపకరణాల వైద్యశిబిరం విజయవంతం
### దివ్యాంగుల స్వతంత్ర జీవితానికి వరం
### సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు కృత్రిమఅవయవాలు, త్రిచక్ర వాహనాలు, శ్రవణయంత్రాలు తదితర సహాయ ఉపకరణాలు వరం లాంటివని, ఒక ప్రదేశం నుండి మరోప్రదేశానికి సంచరించడానికి, ఇతరులతో కమ్యూనికేషన్ కొరకు, తమదైనందిన జీవిత వ్యవహారాలు నెరవేర్చుకునేందుకు సహాయ ఉపకరణాలు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, ముఖ్యంగా పాఠశాలస్థాయి విద్యార్థులకు ఇతర విద్యార్థులతో సమానంగా విద్యనార్జించేందుకు ఇవి ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రతి విభిన్నప్రతిభావంతుడైన విద్యార్థి ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యకు చేరుకోవాలని సమగ్ర శిక్ష, సహిత విద్యావిభాగం కడప జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి పేర్కొన్నారు. భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారి సంస్థ (అలింకో) సహకారంతో సమగ్ర శిక్ష, సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని రమణప్పసత్రం ప్రాథమిక పాఠశాలలో 18 సంవత్సరాలలోపు దివ్యాంగ విద్యార్థులకు ఏర్పాటుచేసిన సహాయ పరికరాల నిర్ధారణ శిబిరానికి అధ్యక్షత వహించిన రమణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులతో కలిసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అలింకో కాన్పూర్‌కు చెందిన వైద్య నిపుణులు దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన సహాయ పరికరాలకు అర్హులైన వారిని గుర్తించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అర్హులైన దివ్యాంగులకు అతి త్వరలో సహాయ పరికరాల పంపిణీ శిబిరం ఏర్పాటు చేసి ఉపకరణాలను అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈవైద్యశిబిరానికి పులివెందుల నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలోని 200 మందికి పైగా, పాఠశాల విద్యార్థులయిన దివ్యాంగులు, వారికి విద్యాబోధన చేస్తున్న భవిత స్కూల్ రిసోర్స్ టీచర్లు( ఐఈ ఆర్పిలు) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అలింకో సంస్థ వైద్యనిపుణులు, సమగ్ర శిక్ష సహితవిద్య జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి, పులివెందుల మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, దివ్యాంగుల ప్రత్యేక విద్యా సహాయకులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సమగ్ర శిక్ష సిబ్బంది మమత, నరసయ్య, వివిధ మండలాల సహిత విద్యా రిసోర్స్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పట్ల సేవాగుణంతో పనిచేయాలి
### ఆప్ నేత రహంతుల్లా




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు ప్రజల పట్ల సేవగుణం కలిగి పని చేయాలని ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా కోరారు. గురువారం ఆ పార్టీ సభ్యులతో కలిసి ఆధార్ కార్డు డెమో నోటిస్ బోర్డుపై అతికించారు. ప్రజలు కూడా సంబంధిత సేవలపై గల రుసుం లను మాత్రమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ బయోమెట్రిక్ ఉచితంగా చేయాల్సిన సేవలపై రూ.100-150 లు వసూలు చేయడం సరైంది కాదన్నారు. వీటిపై అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. ఈకార్యక్రమంలో సభ్యులు పీరుబాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎం.బీఏ. విద్యార్థుల ప్రతిభకు హెచ్.ఓ.డి. ప్రశంసలు



**వై,వియు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినోత్సవం సందర్భంగా అఖిలభారత విద్యార్థి సమాఖ్య స్త్రీ శక్తి దివస్‌లో కార్యక్రమం పేరుతో నిర్వహించిన వక్తృత్వ పోటీలో విజేతలను ఎంబీఏ శాఖ విభాగాధిపతి డాక్టర్ పి సరిత అభినందించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతి కింద ఎంబీఏ విద్యార్థులు బంగారు పతకం, వెండి పతకం బహుమతిగా పొందడం ప్రశంస నీయమన్నారు. ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం, నగదు బహుమతి అందుకున్న శ్రీవాణిని, ద్వితీయ స్థానాల్లో నిలిచి వెండి పతకం అందుకున్న బి. కావ్యను, యు. తులసిని డాక్టర్ సరిత అభినందించారు. ఇతర విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పోటీలో భాగస్వామ్యం కావాలని సూచించారు.

## విద్యార్థులకు రాష్ట్రస్థాయి గేమ్స్‌లో అవకాశం
### అండర్-14, అండర్-17 విభాగాల్లో జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర) విద్యార్థుల ఎంపిక



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలురు) విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ ఆది వెంకటసుబ్బన్న తెలిపారు, ఈ నెల 22 నుండి 24 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడల్లో అండర్%-%14 విభాగంలో నిత్య వెంకట మణి నెల్లూరులో జరిగే వాలీబాల్ పోటీలకు, సుశాంత్ మదనపల్లెలో నిర్వహించే ఫుట్‌బాల్ పోటీలకు అర్హత సాధించారు, అదేవిధంగా అండర్-17 విభాగంలో కర్నూలులో జరిగే కబడ్డీ పోటీలకు చరణ్ ఎంపికయ్యాడు, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందిన విద్యార్థులను హెడ్మాస్టర్ , ఖ్వాజు పర్వీన్ పాఠశాల సిబ్బంది అభినందించారు..


## సర్టిఫికెట్లు పోయినవి

భూమన వంశీధర్ రెడ్డి, s/o. భూమన చంద్రశేఖర్ రెడ్డి (లేట్) అడ్రస్, 2/163-6, నియర్ రైల్వే గేట్, ఊటుకూరు, కడప. 2025 నవంబర్ మూడవ తేదీన హైదరాబాదు నుండి కడపకు రైలులో వస్తుండగా నాకు సంబం ధించిన డిప్లమో సర్టిఫికెట్లు 1 సెం. మార్క్స్ మెమో, 3 సెం, మార్క్స్ మెమో, 4 సెం. మార్క్స్ మెమో మిస్ అయినవి. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్‌కు పంపగలరు. నా ఫోన్ నెం: 95534 65069.

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసినట్లు వేంపల్లె శాఖ గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి వెల్లడించారు. గురువారం ఆ వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి హజరై మాట్లాడారు. విధ్యార్థులు స్థానిక గ్రంథాలయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, జ్ఞానాన్ని పెంపోదించుకోవాలని కోరారు. గ్రంథాలయ ద్వారా విజ్ఞానం పెంచుకునేందుకు చక్కటి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సులోచన, చంద్రకళావతి, చంద్ర నాయక్, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఆర్ నుండి కుడి, ఎడమ కాలువలకు దిగువ వరకు నీళ్లు వదలాలి

### వెంటనే కాలవలకు నీళ్లు వదలాలి వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** సిబిఆర్ నుండి రైతులకు కుడి, ఎడమ కాలువలకు నీళ్లు వదలాలని, వర్షాలు లేక పంటలు ఎండగాలి పోతున్నాయని, ఇప్పటికే ఉద్దిపంట పూర్తిగా దెబ్బ తినిందని వైకాపా నాయకులు మాజీ చైర్మన్ రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి , నీలకంతేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, ఎల్లారెడ్డి, రఘురాం రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ సిబిఆర్ నుండి కుడి ఎడమ కాలువలకు వెంటనే ప్రభుత్వం నీళ్లు వదలాలని వారు డిమాండ్ చేశారు. అతివృష్టి అనావృష్టి వలన పంటలు పండినప్పటికీ గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పుడున్న పంటలకు నీళ్లు తక్కువై పంటలు వాడు దశలో ఉన్నాయనిసిబిఆర్ నుండి కుడి ఎడమ కాలవలకు నీళ్లు వదలాలన్నారు. రెండు సంవత్సరాల నుండి పంటలు పడక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. వెంటనే పి బి సి అధికారులు వెంటనే స్పందించి కాలవలకు నీళ్లు విడుదల చేయాలన్నారు.

## సిఎం మాటల్లో వాస్తవం లేదు : తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ఏపి సిఎం చంద్రబాబు మాటల్లో వాస్తవం లేదని, పచ్చి అబద్ధాలని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. జిల్లా పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. ప్రధానమైన మూడు హామీలు ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఆర్థిక సహాయం, అలాగే ఆడబిడ్డ నిధి కింద 19-59 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 17 నెలలైన అమలు చేయలేదన్నారు. వీరిని నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, ఇంతవరకు అతిగతి లేదన్నారు. అయితే సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని, ప్రతి హామీని అమలు చేశామని చెప్పడం విడ్డూరం కాక మరేమిటి అని ప్రశ్నించారు. అంతేకాకుండా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఈ పరిస్థితుల్లో తనకు సహకరిస్తే రైతులు మీసం మెలివేసేలా చేస్తానని సిఎం చంద్రబాబు చెప్పడం విడ్డూరమన్నారు. రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సున్నావడ్డీ, పావలావడ్డీ పథకాన్ని నీరుగార్చారన్నారు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని, యూరియా కొరత తీవ్రంగా ఉందని వాపోయారు. సబ్సిడీ విత్తనాలు సకాలంలో అందడం లేదని, వ్యవసాయం దండగ అనే పరిస్థితి నెలకొందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం పంచ పాండవులు మంచం కోల్లలా తయారైందన్నారు. ఆ పథకంతో ఆర్థిక పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలకు, వివిధ వర్గాలకు న్యాయం చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని సూచించారు.

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప నగరంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప నగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. గురువారం నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతంలోని గుర్రాల గడ్డ, పాత బస్సు స్టాండ్, నాగరాజుపేట, రాజా థియేటర్ పరిసరాలలో, పాత భవనాలు, ఇళ్ళు ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. నిరంతరం నగరంలోని అనుమానిత ప్రాంతాలను జల్లెడ పట్టడం జరుగుతుందని డి.ఎస్.పి తెలిపారు.

## విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

### కూటమి ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచించాలి / యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ డిమాండ్

**గోపవరం మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి పూర్తిగా వెసులుబాటు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బద్వేలు లోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి టెట్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలన్నారు. దీని కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించిందని, అయితే ఇంతవరకు రివ్యూ పిటిషన్ వేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వెంటనే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తగిన విద్యార్హతలతో డిఎస్సీ పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికై దశాబ్దాల తరబడి ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న వారిని ఇప్పుడు మరలా టెట్ పరీక్ష రాయాలనడం సరికాదని ఆయన పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టంలో మార్పులు తెస్తూ అవసరమైతే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్ట సవరణ చేయాలన్నారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యుటిఎఫ్ పోరాట కార్యక్రమాల్ని చేపడుతున్నదన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20 నుంచి 27 తేదీ మధ్యలో లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు చట్ట సవరణ చేసేలా ప్రయత్నించాలని కోరుతూ వినతి పత్రాలు అందిస్తున్నామన్నారు. డిసెంబరులో డివిజన్, జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాల్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఇప్పటికే యుటిఎఫ్ భాగస్వామ్యంగా ఉన్న అఖిలభారత సంస్థ అయిన ఎస్టీఎఫ్ఐ ద్వారా రివ్యూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పిటిషన్లు వేశాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్లు వేసి లక్షలాదిమంది ఉపాధ్యాయులు ఆందోళన చెందకుండా టెట్ మినహాయింపు పొందేలా చూడాలని కోరారు. జనవరి 29న టెట్ తో పాటు పలు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరదాసరి క్రిస్టఫర్, ఎస్.ఎం.డి.గౌస్ పాల్గొన్నారు.




## పార్థివ దేహాలకు నివాళులర్పించిన టిడిపి నేత రితేష్‌రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని మహబూబ్ నగర్ కు చెందిన షేక్ పీరావలి అలాగే మండలంలోని అక్కల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన దాసరి పల్లె సామెలు, మరియు తోకల పల్లె గ్రామానికి చెందిన ఘట్టమనేని వెంకటయ్య లు అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. మరణ వార్త విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు యువనేత రితేష్ కుమార్ రెడ్డి వారి పార్థివదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. ప్రజల నమ్మకానికి నిలబడటం, వారికి అందుబాటులో ఉండి వేగంగా స్పందించడం ప్రజాప్రతినిధిగా నా కర్తవ్యమని భావిస్తూ, ప్రతి పిటిషన్‌ను బాధ్యతతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నమని బిటెక్ రవి తెలిపారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడలలో శ్రీ వైష్ణవి పాఠశాల విద్యార్థుల సత్తా



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన వెంకటేష్ ప్రథమ స్థానంలో, సాయి నరసింహ ద్వితీయ స్థానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో భాగంగా నిర్వహించిన అండర్ - 17 విభాగంలో డిస్కస్ త్రో లలో ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు తమ విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం అని పాఠశాల కరెస్పాండెంట్ డా.ఆర్ .వి.రామకృష్ణ తెలిపారు. విద్యార్థులు తరగతి గదిలో మాత్రమే కాకుండా క్రీడారంగంలో కూడా తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు యాజమాన్యం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మరియు స్కూల్ ఇంచార్జీ కేశవరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలలో కూడా మరింత ఉత్సాహంతో తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.

# వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ

### కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక శ్రీ ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. దీంతో కరెస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలస్థాయిలో మహమ్మద్ ఇంతియాజ్, వెంకట ఉష, వెంకట లోహిత, పాఠశాల స్థాయిలో గీతిక, హర్షిత, కౌశిక, దివిజ, నీరజ్‌కుమార్‌రెడ్డి ప్రతిభ కనబరిచారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జ్ఞాపిక, ప్రశంస పత్రాలు అందజేశారు. విధ్యార్థులు అన్ని రంగాల్లో రానించినప్పుడే భవిష్యత్‌కి పునాది వేసినట్లేనని అభిప్రాయపడ్డారు.

# నేడు పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమం

## ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీలో శుక్రవారం పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ విషయమై మండల పరిషత్ సభా భవనంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగసముద్రం పంచాయతీని ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమానికి ఎంపిక చేసామని శుక్రవారం ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పంచాయతీని ఏడు జోన్లుగా విభజించి వాటి పర్యవేక్షణకు సిబ్బందిని నియమించామన్నారు. వీరంతా ఉదయం 5.30 గంటల నుంచి పారిశుద్ధ్య కార్యక్రమం చేపడతారన్నారు. 9 గంటలకు కార్యక్రమం ముగిసిన పిదప శ్రీ శక్తి భవన్లో ప్లాస్టిక్ వ్యర్ధాల వివరణ ప్రత్యామ్నాయల వాడకంపై శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన హరిత రాయబారులు, గ్రీన్ గార్డ్స్ శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలన్నారు. శిక్షణ అనంతరం వారు తమ అవగాహన చేసుకునే అంశాలపై పరీక్ష సైతం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి అందరూ తప్పక హాజరుకావాలని ఆయన సూచించారు.

# పొరగు వారి హక్కులు అనే నినాదంతో జేఐహెచ్ ఉద్యమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పొరగు వారి హక్కులు అనే నినాదంతో జమా అతె ఇస్లామి హింద్ నేటి నుంచి దేశ వ్యాప్త ఉద్యమం నిర్వహిస్తోందని జమా అతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు మొహిద్దీన్ తెలిపారు. జమా అతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిన్నారోడ్ లోని జమాఅత్ కార్యాలయం లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో స్వార్థం పెరిగిపోవడంతో ప్రజలకు తమతమ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయని, ఇరుగు పొరుగు వారి గురించి ఆలోచించే వారు కరువయ్యారని తెలిపారు. కనుక ఈ దృష్ట్యా జమాఅతె ఇస్లామిహింద్ పొరగు వారి హక్కులు అనే నినాదంతో నవంబర్ 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు 10 రోజుల ఒక దేశ వ్యాప్త ఉద్యమం నిర్వహిస్తున్నదని వివరించారు. ఈ పదిరోజులు తమ క్యాడర్ డోర్ టు డోర్ కార్యక్రమాలు, కరపత్రాలు ద్వారా, వాల్ పోస్టర్ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా, లఘు చిత్రాల ద్వారా పొరుగు వారి హక్కులను తెలపడం జరుగతుందని తెలిపారు. తద్వారా ఒక ఆదర్శ సమాజం ఏర్పడే విధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఉద్యమ కరపత్రాలను, వాల్ పోస్టర్లు, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జమాఅత్ పట్టణ అధ్యక్షులు షఫివుల్లాహ్, కడప జిల్లా అధ్యక్షులు రహమతుల్లాహ్, స్థానిక ఉద్యమ కన్వీనర్ అబ్దుసమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజా వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ, గ్రంథాలయాలు ప్రజలను ఉన్నత శిఖరాలకు చేర్చే జ్ఞాన మూలాలన్నారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారి కృషి వల్లే నేటి గ్రంథాలయ ఉద్యమం బలపడిందని, ఆయన చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న సంగతిని స్మరించుకున్నారు. ఏ. పి. ఓ.రామానుజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు అనేక తెలియని విషయాలకు నిదర్శనమని, ఇవి దేవాలయాలకు సాటివని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గ్రంథాలయాలను డిజిటల్ రూపంలో అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు రెడ్డన్న మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజల్లో విజ్ఞానాన్ని చైతన్యాన్ని పెంపొందించడంలో ముందంజలో ఉన్నాయని చెప్పారు. గ్రంథాలయ ఉద్యమ పితామహుడు డాక్టర్ రంగనాథన్ భావజాలం ప్రజల్లో విద్యాప్రచారానికి దోహదపడిందని అభిప్రాయపడ్డారు. హెల్త్ సూపర్వైజర్ జనార్దన్ మాట్లాడుతూ పుస్తక పఠనం మనసును నిర్మలంగా ఉంచుతుందని సెల్‌ఫోన్ల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య నష్టాలను నివారించేందుకు పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. సూపర్వైజర్ సుజాత మేడం మాట్లాడుతూ గ్రంథాలయాలు అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని, తారతమ్యాలు లేని జ్ఞాన ప్రసార కేంద్రాలని పేర్కొన్నారు. వాటిని మరింతగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు నాగార్జునయ్య కూడా గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. జ్ఞాన విస్తరణకు విద్యా అభివృద్ధికి, గ్రామీణ స్థాయిలో పఠన సంస్కృతి పెంపొందించడానికి ఈ వారోత్సవాలు ఎంతో దోహదపడ్డాయని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలు సందడిగా ముగిశాయి.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

### పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**వల్లూరు మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వల్లూరు శాఖా గ్రంథాలయంలో గురువారం ఘనంగా ముగిశాయి, వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, జడ్పీహెచ్ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్ ఆర్. నిర్మలతో కలిసి గ్రంథాలయాధికారి డి. వెంకటేశ్వరమ్మ విజేత విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందించారు, మొత్తంగా 35 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు పలువురు పాఠకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కారు, మినీ ఆల్విన్ ఢీ : తప్పిన పెను ప్రమాదం

### ఇరువురికి తీవ్ర గాయాలు

**గోపవరం మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సమీపంలో కారు టమోటాలోడితో వెళుతున్న ఆల్ న్ ఢీకొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి వీరిలో ఇద్దరిది ఇద్దరికీ తీవ్ర గాయాలయని విశ్వనీయ సమాచారం. వివరాల్లోకెళితే బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సమీపంలోనూతనంగా ఏర్పాటు చేసిన నేషనల్ హైవే 67 బైపాస్ రోడ్డులో గురువారం మైదుకూరు నుంచి రాజమండ్రి కి వెళుతున్న టమోటా ఆల్విన్ కృష్ణపట్నం నుంచి అనంతపురం వెళుతున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయని ప్రమాదం సమయంలో కారు బెలూన్ ఓపెన్ కావడంతో తప్పిన పెను ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్సలు చేయించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎన్.హెచ్ హైవే సిబ్బంది ప్రధాని రహదారికి అడ్డముగా ఉన్న కారణం జెసిబి సహాయముతో తొలగించి రాకపోకలకు అంతరాయం కలగకుండా క్లియర్ చేశారు.




# పుల్లయ్యకు తాలుకా ఎన్జీవో సంఘం నాయకుల సన్మానం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఎస్ టి యు-79 వ కడప జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ గా ఎన్నికైన పుల్లయ్య ను బద్వేలు తాలుకా ఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు సాధు వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యక్షులు కె. బాలుడు ఘనంగా సన్మానించారు.పోరుమామిళ్ల లోని సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్ నందు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ పుల్లయ్య ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందు ఉంటూ,ఫ్యాప్టో సంఘాలు పిలుపు నిచ్చే ధర్నా మరియు నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఎస్టియు సంఘ పురోభివృద్ధికి పాటుపడుతూ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి,అంకిత భావం కలిగి పరిష్కరంచేవాడని, ఇలాంటి వ్యక్తి ని రాష్ట్ర కౌన్సిలర్ గా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు.సన్మాన గ్రహీత కె. పుల్లయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను రాష్ట్ర కౌన్సిలర్ గా ఎన్నుకునేందుకు సహకరించిన పోరుమామిళ్ల మండల ఎస్టియు-కార్యవర్గ సభ్యులు, రీజియన్ నాయకులు, జిల్లా, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వృత్తి పరమైన ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తెచ్చిన యెడల జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వం సహకారం తీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి మేర కృషి చేసి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో మునెయ్య- డబ్ల్యూహెచ్ఓ, ఉపాధ్యాయులు జయరాములు, వెంకటరామయ్య, లక్ష్మిరెడ్డి, శిరీష్, రాజారెడ్డి, హాస్టల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రెసిడెంట్‌కు సన్మానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బీసీ సామాజిక వర్గానికి చెందిన రామసుబ్బయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రముఖ నాయకులు ఆయన స్వగృహమునకు వెళ్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి దుశ్శాలువ, పుష్పగుచ్ఛముతో ఘనంగా సత్కరించారు. సంబంధిత ఉద్యోగుల హక్కుల సాధన కొరకు నిరంతరం కృషి చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ వెంకట కృష్ణయ్య యాదవ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు నాగమల్ల శంకర్, కడప జిల్లా ఉపాధ్యక్షులు. కాలే దేవానంద్, ముఖ్య సలహా దారులు కురువ పుల్లయ్య, కమిటీ సభ్యులు తెల్లదాల వెంకటరమణ యాదవ్, పెద్దన్న యాదవ్ పాల్గొన్నారు.

## నేడు బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో వృద్ధ శరణాలయం ప్రారంభం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణ, చుట్టుప్రక్కల ప్రాంతాలలో వున్న వృద్ధ బ్రాహ్మణుల సౌకర్యార్థం అన్ని వసతులు, అత్యంత ప్రేమాప్యాయతలతో సనాతన సాంప్రదాయ ఆచార వ్యవహారాలను పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు వారి సౌజన్యంతో శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధ శరణాలయం ను స్థానిక టీచర్స్ కాలనీలో శుక్రవారం దండపాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత కామరాజు దండపాణిచే ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు జీవకళ ధనుంజయశర్మ తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ బంధువులందరూ హాజరై తమ అమూల్యమైన సలహాలు, సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం ప్రొద్దుటూరు శాఖ కోశాధికారి తాటిపాటి రామగోపాలశర్మ, కార్యదర్శి మైదుకూరు సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



ఖాజీపేట మేజర్‌న్యూస్ :ఖాజీపేట ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రంథాలయ అధికారి కే. హరి కృష్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించింది. వారోత్సవాల సందర్భంగా జరిగిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకుడు జె. మల్లారెడ్డి పదిమంది విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం అందించాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, శైలజ, బిడిసి నిర్వాహకులు పి. వెంకట రవి, శివ శంకర్ పాల్గొన్నారు.

# ఉల్లి పంటలో ఉత్పాదకతపై రైతులకు అవగాహన

### ఢిల్లీ వ్యవసాయ శాఖ అధికారులు ఉల్లి పంట పరిశీలన - బి. జె. బ్రహ్మ ,మనోజ్, రాజీవ్ కుమార్

దువ్వూరు, మేజర్‌న్యూస్ : ఉల్లి పంటలో ఉత్పాదకతను పరిశీలించుటకు. న్యూఢిల్లీ వ్యవసాయ మంత్రిత్వశాఖనుంచి డిప్యూటీ. కమీషనరు బి. జె. బ్రహ్మ మరియు ఇతర బృంద సభ్యులు మనోజ్, రాజీవ్ కుమర్ , భార్గవ్ , రాష్ట ఉద్యాన కార్యాలయం నుంచి జమదగ్ని, ఎన్ హెచ్ ఆర్ డి ఎఫ్ కర్నూలు నుండి శరవణన్, జిల్లా ఉద్యాన అధికారి సతిష్, నంద్యాల జిల్లా ఉద్యాన శాఖ నాగరాజు మరియు ఉద్యాన అధికారి సి. రామక్రిష్ణ గురువారం దువ్వూరు మండలంలోని చిన్న సింగనపల్లె గ్రామము ను సందర్శించడం జరిగినది . ఈ సందర్భంగా ఢిల్లీ ఉద్యానవన శాఖ అధికారులు బ్రహ్మ మాట్లాడుతూ రైతులు అనుసరించు వ్యవసాయా పద్దతులను తెలుసుకొని ఉల్లి






ఉత్పాదకతను పెంచుటకు పాటిం చవలసిన పద్దతులను రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎత్తుమడుల పద్ధ తులగురించి, ఎరువుల యాజ మాన్యం పద్ధతుల గురించి, పంటకో త తరువాత తీసుకోవలసిన పద్ధతుల గురించి, మరియు ఉల్లి, గోదాముల గురించి రైతులకు క్లుప్తంగా తెలియ చేయడమైనది. రైతులు కెపి ఉల్లికి మైదుకూరులో యార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని, కె.పి ఉల్లి విత్తనాలు సబ్సిడీ ఇవ్వాలని, మరియు కె. పి ఉల్లి ఎగుమతి చేయుటకు మన రాష్ట్రానికి లైసెన్స్ మంజూరు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యాన సహాయకులు, నరసింహులు, మాధవిలత, జెరూషా, చిన్నసింగనపల్లె, మదిరేపల్లి,గొల్లపల్లె, పెద్ద సింగనపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాలు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల గ్రామంలోని శ్రీ సత్య సాయి మందిరంలో శతజయంతి ఉత్సవాలలో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1926 నవంబర్ 23 తారీకున తండ్రి పెద్ద వీరప్ప తల్లి ఈశ్వరాంబ లకు జన్మించారని,శ్రీసత్య సాయి బాబా అసలు పేరు సత్యనారాయణ రాజు, ఆయన పుట్టింది. పెరిగింది వైఎస్ఆర్ జిల్లా కమలాపురంలో బాల్యంలో ఉన్నారన్నారు. ఆయన శ్రీ సత్య సాయి బాబుగా మారిన తరువాత అనంతపురం జిల్లా. వెనుకబడిన ప్రాంతం పుట్టపర్తిని ఎంచుకొని అక్కడ ఆశ్రమాన్ని నిర్మించుకొని, విద్య. ఆరోగ్యం. సామాజిక కార్యక్రమాలు కోట్ల మంది ప్రజలగుండెల్లో నిలిచిపోయాయి అన్నారు. ప్రపంచంలోనే 140 దేశాల్లో సత్య సాయిబాబా భక్తులు కోట్లాదిమంది ఉండడం నిన్నటి రోజు జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కావడం జరిగింది. గతంలో దేశ ప్రధాన మంత్రులు రాష్ట్రపతులు. విదేశీ ప్రధానులు ఎంతోమంది ఇక్కడికి రావడం జరిగిందని గుర్తు చేశారు. వెనుకబడిన రాయలసీమ, తెలంగాణ, కోస్తాంధ్ర లలో నీటి సమస్యలు ఉన్న గ్రామాలకు నీటి వసతిని కల్పించడం జరిగింది. భగవాన్ ప్రేమతత్వం, సేవస్ఫూర్తి, కోట్ల మంది ని నడిపిస్తున్నాయి. ప్రపంచానికి ప్రేమ శాంతి,సేవ, మానవత్వం ఆయన చూపిన మార్గమని, శ్రీ సత్య సాయి బాబా భూమిపై మనం చూసిన దైవ స్వరూపమని, వైద్యరంగంలో లక్షలాది మంది సామాన్య ప్రజలకు వైద్యం అందిస్తున్నారని, అలాగే విద్యారంగంలో లక్షల విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని,ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు శ్రీ సాయిట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. పోరుమామిళ్లలో గత 25 సంవత్సరాలుగా శ్రీ సత్య సాయి సేవా సమితినీ ఏర్పాటు చేసిన సుధాకర్ మూర్తి కన్వీనర్. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ప్రశాంత మందిరాన్ని నిర్మించారని,వందలాది మంది భక్తులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేశాయ్ మార్కా రెడ్డి,కమిటీ సభ్యులు,శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపకులు సాయిభక్తులు పాల్గొన్నారు.

## అభాగ్యుల ఆకలి తీర్చిన పోలీస్ లైన్ యువకులు

### షేక్ నూర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని పోలీస్ లైన్ లో నివాసముంటున్న షేక్ నూర్ 23వ పుట్టినరోజు సందర్భంగా విందులు వినోదాలకు తన సరదాలను తీర్చుకోవడానికి తన సంపాదన వృధా కాకుండా పుట్టినరోజు నాడు సాటి మనిషి ఆకలి తీర్చాలి అని ఒక మంచి సంకల్పంతో తన స్నేహితులు. ఆది, ప్రభురత్నం, ప్రభుకుమార్, నాని, షేక్ జాఫర్, పండులతో కలిసి తన పుట్టినరోజు నాడు అనాథ అభాగ్యుల ఆకలి తీర్చడం గొప్పవిషయం అలాగే సమాజంలో ప్రతి ఒక్కరు విందులు వినోదాలు వ్యసనాలకు మనసరదాలకు ఖర్చు చేయకుండా ఇబ్బందితో బ్రతికే ఇలాంటి వారికి మన వంతు సహాయ సహకారం అందించగలిగితే ప్రతి ఒక్కరూ బాగుంటారని పోలీసుల యువకులు అన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మహిళల భద్రతపై నవంబర్ 20 న పెండ్లి మర్రి మండలం కస్తూర్బా పాఠశాల నందు కడప రూరల్ సీఐ మోహన్, పెండ్లిమర్రి సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమంలో భాగంగా బాలికలకు, మహిళలకు సమాజంలో వారి పట్ల జరిగే అఘాయిత్యాలపై, , బాల్య వివాహాలు సైబర్ నేరాలపై శక్తి యాప్ లపై అవగాహన కల్పించారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం 21 నవంబర్ 2025

## వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో వ్యతిరేకించాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో వ్యతిరేకించాలని మాజీ ఎమ్మెల్యే, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పట్టణంలోని వస్త్రభారతి, న్యూ వస్త్రభారతి క్లాత్ మార్కెట్లలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో మహిళా బోధకురాల నియామకానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూ


**వై. వి. యూ, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన యూనివర్సిటీ కళాశాల లలిత కళల విభాగంలో కూచిపూడి నృత్యంలో మహిళా బోధకురాలు నియామకం కోసం ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు ప్రొ టి.శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు డిప్లొమా ఇన్ కూచిపూడి డ్యాన్స్/ పి.జి. ఇన్ కూచిపూడి డ్యాన్స్ అర్హత కలిగి ఉండాలన్నారు.ఆసక్తిగల అభ్యర్థుల బయో–డేటా, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు అలానే సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీల సెట్‌తో నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఇంటర్వ్యూలు విశ్వవిద్యాలయం లోని నూతన పరిపాలనా భవనంలో ఉన్న ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ లో ఉంటాయన్నారు. వివరాల కోసం www.yvu.edu.in ని సందర్శించాలని సూచించారు.

## సిమెంట్ టాంకర్ బోల్తా డ్రైవర్‌కు స్వల్పగాయాలు



**తొండూరు, మేజర్‌న్యూస్ :** తొండూరు మండలం మల్లేల గ్రామానికి సమీపంలో గురువారం సాయంత్రం సిమెంట్ టాంకర్ లారీ బోల్తా పడింది. యర్రగుంట్ల నుంచి బెంగళూరుకు సిమెంట్‌లోడుతో వెళ్తున్న లారీ మలుపు వద్ద అతివేగంతో వెళ్లడం వల్లడ్రైవర్ నియంత్రణ కోల్పోయి రోడ్డుపక్కకు ఒరిగి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.అటు వైపువెళ్తున్న తోటి డ్రైవర్లు స్పందించి అతడిని వెంటనే పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీ బోల్తా పడడంతో కొంతసేపు రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. పోలీస్ ఘటన స్థలానికి చేరుకొని వెంటనే మార్గం క్లియర్ చేసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. "ఈ మలుపు వద్ద లారీలు తరచూ అతివేగంగా రావడం వల్ల ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని వాహన దారులు వేగనియంత్రణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ క్యాంటీన్‌లో మాంసాహార విక్రయాలు // చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కోరిన టిడిపి కౌన్సిలర్లు, నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా స్థానిక మున్సిపల్ క్యాంటీన్ లో మాంసాహార విక్రయాలు జరుపుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని టిడిపి కౌన్సిలర్లు జిలానీ, కమాల్ బాషా, నాయకులు నూరీ, కుతుబుద్దీన్ కోరారు. గురువారం వారు ఈ విషయమై మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో కమిషనర్ చింతా రవి చంద్రారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ మున్సిపల్ పార్కులో క్యాంటీన్ నిర్వహించే కాంట్రాక్టర్ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా క్యాంటీన్ లో మాంసాహార వంటకాలను విక్రయిస్తూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అపహాస్యంచేస్తున్నాడని వివరించారు. కావున మున్సిపల్ క్యాంటీన్ లో మాంసాహార విక్రయాలు ఆపాలని, క్యాంటీన్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మహిళలకు నైపుణ్య శిక్షణా కార్యక్రమం



**తొండూరు మేజర్‌న్యూస్:** డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొండూరులోని గ్రామీణ మహిళలకు వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యత సాధించడం ఎలా అనే అంశంపై తొండూరులోని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు వివిధ అంశాలలో నైపుణ్యత సాధికారత సాధించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఆవు పెడ తో ఎన్నో రకాల వస్తువులు తయారు చెసి వాటిని విక్రయించడం వల్ల గ్రామీణ మహిళకు ఆర్థిక స్వయం సమృద్ధి తో పాటు వారు సామజికంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఆవు పెడతో దీపాలు, దేవుడి బొమ్మలు,రాఖీలు, పిడకలు, ఇటుకలు, యాంటీ రేడియేషన్ చిప్స్, ఎయిర్ ప్యూరిఫై చిప్స్,దూపం అంతేకాకుండా ఘన జీవామృతం, వంట చెరకు గా ఉపయోగించ వచ్చు అని తెలియజేశారు. ఇవన్నీ పర్యావరణ అనుకూలమైన, ప్రకృతి స్నేహ పూర్వక మైనవనీ,అంతే కాకుండా దీని వలన సాంప్రదాయ గ్రామీణ చేతిపనుల నైపుణ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామీణ, స్వయం సహాయక సంఘం మహిళలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ముగింపు కార్యక్రమంలో భాగంగా మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గంగాభవాని మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విలువైన సమయాన్ని సెల్ ఫోన్ మరియు టీవీలకు వెచ్చించి మీ జీవితాలను పాడు చేసుకోకుండా దగ్గర్లో ఉన్న గ్రంథాలయాలకి వెళ్లి మంచి మంచి పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానంతో పాటు ఆనందం ఆరోగ్యం సంపాదించుకోవచ్చునని అన్నారు. గ్రంధాల వారోత్సవాల సందర్భంగా బాలుర మరియు బాలికల పాఠశాలల నందు నిర్వహించిన వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాముడు గ్రంథాలయ నిర్వహకుడు మనోహర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజువల్లి క్లిన్ విలేజ్‌గా రామనపల్లి ఎంపిక

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రామనపల్లి గ్రామపంచాయతీని విజువల్లి క్లిన్ విలేజ్‌గా ఎంపిక చేసినట్లు మండల అభివృద్ధి అధికారి కిరణ్ మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రామనపల్లి గ్రామంలో మండలంలోని మొత్తం గ్రీన్ అంబాసిడర్లు,గ్రీన్ గార్డుల సహకారంతో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా లింక్ అధికారి సరళ గారి ఆదేశాల మేరకు రామనపల్లి గ్రామపంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లు,గ్రీన్ గార్డులు మొత్తం 42 మందికి ఉదయం 10 గంటల నుండి థీమ్5 పరిశుభ్రత–హరిత గ్రామం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.రామనపల్లి సచివాలయ సిబ్బంది,గ్రీన్ అంబాసిడర్లు,గ్రీన్ గార్డులు అందరూ ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించాలని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు పిలుపునిచ్చారు.

## అయ్యప్ప ఆలయానికి విగ్రహం అందజేత



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి శివాలయంలో ఉన్న అయ్యప్ప దేవాలయానికి అయ్యప్ప స్వామి విగ్రహాన్ని పులివెందుల కు చెందిన పార్నపల్లి బస్టాండ్ లో ఉంటున్న అల్లా బాషా సోను ఆఫ్రాష్ హర్షద్ లు సుమారు 35 వేల రూపాయలతో పంచలోహాలతో తయారుచేసిన అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఆలయానికి దాతృత్వంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విగ్రహ దాతను పూలమాలతో శాలువాతో సన్మానించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు పేరు మీద ఆలయంలో అర్చనలు అభిషేకాలం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామిలకు బిక్ష ఏర్పాటు చేశారు

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద గురువారం ట్రాఫిక్ ఎస్ఐ జయరాములు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాల డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర రికార్డులు పరిశీలించారు. త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానా విధించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాల ఇవ్వద్దని ఎవరైనా చట్ట విరుద్ధంగా వాహనాలు ఇస్తే తనిఖీల్లో పట్టుబడినప్పుడు వాహనం సీజ్ చేయడంతో పాటు తల్లిదండ్రులు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. నగరంలో ద్విచక్ర వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సహకరించాలని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై జయరాముడు పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని కడప రోడ్డులో ఉన్న బాలికల గురుకుల పాఠశాల యందు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని అర్బన్ సిఐ సీతారాం రెడ్డి నిర్వహించారు. మొబైల్ లో జరిగే సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ వల్ల కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపట్ల జాగ్రత్తలు వహించాలన్నారు అధికారులు చెప్పే సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు కార్యక్రమంలో పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు

# వేధిస్తున్న నీటి సమస్య

## పట్టించుకోని అధికారులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రాఘవేంద్ర స్వామి గుడి సమీపంలోని కాలనీలో నీరు సక్రమంగా సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గత 20 రోజులుగా నీరు సక్రమంగా సరఫరా కాలేదని, నీ రు ఎప్పుడు విడుదల చేస్తారో తెలియడం లేదన్నారు. నీటి కోసం పనులు మానుకోవాల్సి వస్తోందన్నారు. మూడు నాలుగు రోజులకు ఒకసారి అర్ధరాత్రి వేలల్లో నీరు సరఫరా చేసినా సక్రమంగా నీరు అందడం లేదన్నారు. నీటి కోసం రాత్రులు మేలుకోవాల్సి వస్తుందని, అయినా నీరు అందడం లేదన్నారు. ఈ విషయాన్ని మా వార్డు కౌన్సిలర్ కు, నీటిని సరఫరా చేసే సిబ్బందికి తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా కాలనీకి నీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు.

# అన్ని రంగాల్లో విజేతలుగా నిలవాలి

## కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విధ్యార్థులు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో విజేతలుగా నిలవాలని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. వేంపల్లె శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు నందిని, గౌరిదేవి, తనుశ్రీ, పూర్ణిమ, సుచిత్ర, చరణ్ లు విజేతలుగా నిలిచి ప్రశంస పత్రాలు, బహుమతులు పొందారని కరెస్పాండెంట్ తెలిపారు. అనంతరం ఆ విధ్యార్థులను ప్రోత్సాహం అందించి, ఘన సన్మానం చేశారు. ఈ విజయాలు సాధించడం గర్వకారణం అని, మరిన్ని విజయాలు సొంతం చేసుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడుగుడిపాడు విజిబుల్ క్లీనింగ్ గ్రామం కార్యక్రమం

## - ఎంపీడీవో సుబ్బారెడ్డి - సర్పంచ్ మహబూబ్ షరీఫ్

## - ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి





దువ్వూరు, మేజర్ న్యూస్ : నేడు రాష్ట్ర స్థాయి లో జరిగే విజిబుల్ క్లీనింగ్ గ్రామం ప్రోగ్రామ్ లో భాగంగా మండలంలోని గుడిపాడు గ్రామ పంచాయతీ లో శుక్రవారం జరిగే కార్యక్రమంలో మండలంలోని అందరూ శానిటేషన్ వర్కర్లు, పంచాయతీ అధికారులు,స్వయం సహాయక గ్రూపులు, ఆంగన్ వాడి టీచర్లు, మరియు మండలస్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి , గుడిపాడు గ్రామ సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్, ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పాల్గొంటారు అని తెలిపారు. కావున గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతిసిబ్బంది, సచివాలయ సిబ్బంది తప్పక హాజరుకావాలని వారు సూచించారు

# పార్టీ సేవలకు న్యాయం చేస్తా సీఎం చంద్రబాబు హామీ

## పుత్తా ఆధ్వర్యంలో– పుల్లగూర శ్రీనివాసుల నుంచి చంద్రబాబుకు కుటుంబ ఫోటో ఫ్రేమ్



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గంలో రైతులతో నిర్వహించిన అన్నదాత సుఖీభవ' నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెండ్లిమర్రిలో బుధవారం పర్యటించారు, ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు సీఎం చంద్రబాబును కలిసి, ఆయన కుటుంబ సభ్యులతో ఉన్న ప్రత్యేక ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు కమలాపురం నియోజకవర్గంలో పార్టీ కోసం అత్యంత కృషి చేశారని, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతున్నట్టు ముఖ్యమంత్రికి వివరించారు, పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడ్డ వారిలో వల్లూరు మండలం నుంచి పుల్లగూర శ్రీనివాసులు అగ్రగణ్యులని గుర్తించి న్యాయం చేయాలని అభ్యర్థించారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తాం, ముఖ్యంగా ఎస్సీ సెల్‌కు చెందిన నాయకులు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారు, వారి సేవలను మేము ఎప్పటికీ మరువము, నామినేటెడ్ పదవుల విషయంలో మీ అందరికీ సముచిత గౌరవం దక్కేలా చూసుకుంటాను, పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు, తరువాత పుల్లగూర శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ కోసం ఎప్పుడైనా, ఎంతవరకైనా కృషి చేయడానికి సిద్ధమని, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మరియు పుత్తా నరసింహారెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తామని తెలిపారు, ఆయనతో పాటు టిడిపి నాయకుడు రామాంజనేయులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ వద్ద గల కేసీ కెనాల్ బ్రిడ్జి కింద గురువారం గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. మృతురాలు వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండొచ్చని అంచనా వేశారు.మహిళ మృతదేహం నిర్వాస్త్రంగా ఉందని అలంఖాన్ పల్లి వీఆర్వో సుబ్బరాయుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.మృతురాలు సుమారు 3 వారాల క్రితం చనిపోయి ఉన్నట్లు కనపడుతుందని శరీరం పై ఎలాంటి గాయాలు లేవని ఒంటి పై ఒక ముక్కు పడక, రెండు చేతులకు ఎర్రటి రంగు మట్టి గాజులు,రెండు కాళ్లకు వెండి పట్టీలు ఉన్నాయని కాగా ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజల చేతికి ఆస్తి హక్కు

## గాదెగూడూరు సర్పంచ్ వరలక్ష్మి




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** సామిత్వ సర్వే ద్వారా గ్రామాల్లో ఇండ్లు స్థలాలకు సంబంధించి ప్రజలకు ఆస్తి హక్కుకు ప్రాపర్టీ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందని సర్పంచ్ పోలా వరలక్ష్మి తెలిపారు గురువారం గాదె గూడూరు గ్రామంలో స్వామిత్వ సర్వే పై గ్రామసభ నిర్వహించారు ఈ సర్వేపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ప్రజలకు సర్పంచ్ తెలియజేశారు డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ స్వామిత్వ సర్వే వల్ల గ్రామాల్లో ఆస్తులకు సంబంధించిన సమస్యలు ప్రజలకు ఉండవన్నారు స్వామిత్వ గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు తొందరలోనే ప్రజలకు ఇండ్లు స్థలాలకు సంబంధించిన ప్రాపర్టీ కార్డులను మంజూరు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ వసంత కుమార్ గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ పంచాయతికార్యదర్శి శ్రావణి సచివాలయం సర్వే అధికారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతలో ఎంపికైన మహానంది పల్లె గ్రామపంచాయతీ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మహానంది పల్లె గ్రామపంచాయతీ పచ్చదనం పరిశుభ్రతలో ఎంపిక చేసామని మండల అభివృద్ధి అధికారి మహబూబ్ బీ మరియు సర్పంచ్ సుజనా రెడ్డి అన్నారు. గురువారం ఆమె గ్రామపంచాయతీ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, మహానంది పల్లె, గ్రామ పంచాయతీలో సిద్ధ మూర్తి పల్లె, మామిళ్ళపల్లి, మహబూబ్నగర్, చర్చి కాలనీ, మహానంది పల్లి, గ్రామాలలో గ్రామం అంతా స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉంచాలని సంకల్పంతో అక్కడక్కడ ఉన్న దిబ్బలను తీసి పరిశుభ్రం చేసేందుకు మండలంలో ఉన్న 23 మంది గ్రీన్ అంబాసిడర్లతో కలసి ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. అని వారన్నారు ఈ కార్యక్రమమునకు, స్పెషల్ ఆఫీసర్లు, డిప్యూటీ ఎంపీడీవో , ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఏపిఎం ఏపీవో మరియు పంచాయతీ సెక్రటరీ సచివాలయ సిబ్బంది అందరూ ఉదయం 6 గంటలకు హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు.

# ముదిరాజులను బిసి.ఏలో చేర్చాలి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** ముదిరాజులను బిసి–డి నుండి బీసీ.ఏలోకి మార్చాలని టిడిపి నేత,ముదిరాజు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాటాడుతూ. నవ్యాంధ్రలో అత్యంత వెనుకబడిన ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ డీ నుంచి బీసీ ఏలోకి చేర్చే విషయాన్ని ప్రభుత్వం క్యా బినెట్లో చర్చించాలన్నారు, ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వ వెంటనే కార్పొరేషన్ పాలక వర్గాన్ని నియమించాలని ఆయన తెలిపారు. ముదిరాజ్‌లను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల అభ్యున్నతికి పాటుపడుతుందని ఆదరణ –3 పథకం కింద ముదిరాజులకు ఆధునిక పనిముట్లు అందజేయాలనారు. ముదిరాజుల కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి ముదిరాజులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలి అన్నారు.

# ఘనంగా 58వ గ్రంధాలయ ముగింపు వారోత్సవాలు



**చాపాడు, మేజర్‌న్యూస్ :** ఈనెల 14వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఈ వారం రోజులు చాపాడు మండల శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. గ్రంథాలయాలు నిలయాలు ఉన్న చోటే విజ్ఞా న వంతులు పెరిగి అభివద్ధికి తోడ్పాడుతుందన్నారు.ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీలల్లో విజేతులుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా ముగిసినవి. శాఖా గ్రంధాల యం చాపాడు నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుక కార్యక్రమానికి విచ్చేసిన చాపాడు మండల విద్యా శాఖాధికారి రవిశంకర్, వంశీకృష్ణ–2 విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయాల ప్రాముఖ్యతను వాటిని ఉపయోగించుకొనుట ద్వారా విద్యార్థుల మేధస్సు పెంపొందించుకొనుట మరియు దినపత్రికలు చదువుట ద్వారా విద్యార్థులకు ఎన్ని అవకాశాలు ఉన్నాయి ఏ ఏ కోర్సులు వాటి గురించి తెలుసుకొనుట మరియు ప్రాపంచిక జ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు చక్కటి అవకాశం గ్రంథాలయాలు కల్పిస్తున్నాయని కాబట్టి గ్రంథాలయాన్ని విద్యార్థులు అందరూ చక్కగా ఉపయోగించుకోవాలని వారు గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి ఎంతో చక్కగా తెలియజేశారు .అలాగే ఈ యొక్క 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భముగా గ్రంథాలయ అధికారి జె శివ శంకర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో కొన్ని పోటీలు నిర్వహించడం జరిగినది చిత్రలేఖన పోటీలు, వకృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు ,పద్య పటన పోటీలు రకరకాల పోటీలు నిర్వహించడం జరిగింది వాటిల్లో విజేతలైన వారికి ఈ ముగింపు వేడుకల్లో వచ్చిన ఎంఈవో రవిశంకర్ గారు వంశీకృష్ణ గారి ద్వారా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 75 మంది విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ అధికారి జె శివశంకర్ రెడ్డి ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయులు పాఠకులు బీడీసీ రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో భస్మార్చన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో అమావాస్య సందర్భంగా గురువారం ఆలయ ఈ.ఓ, సహాయ కమీషనరు జే.వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములచే స్వామి వారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## డిసెంబర్ 1 నుండి జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ కోర్సుకు ఉచిత శిక్షణ

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా, స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్, ప్రొద్దుటూరు లో జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ కోర్సుకు 01-12-2025 నుండి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి రెడ్డి, జిల్లా నైపుణ్య అధికారి విజయ్ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సాంకేతికతను ఉపయోగించి ఇండస్ట్రీ నిపుణుల ద్వారా శిక్షణ అందించి, అనంతరం అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు .ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ మరియు డిగ్రీ ఉత్తీర్ణులు అయి ఉండాలి. అలాగే 18 సంవత్సరాల వయస్సు పైబడిన నిరుద్యోగ యువతీ%-%యువకులు అందరూ అర్హులు అని తెలిపారు. సంబంధిత కోర్సులో రిజిస్ట్రేషన్ కోసం నవంబర్ 19వ తేదీ నుండి 30వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా కోరుచున్నారు. మరిన్ని వివరాల కోసం 8886297300 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ అరుదైన అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కార్తీకమాస పూజలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలం లోని శివాలయంలలో శివునికి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక మాసమంతా వేకువ జామునే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారికి దర్శించుకొని తమ స్వహస్తాలతో అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ కార్తీక మాసమంతా తెల్లవారుజామున స్నానం చేయడం శుభప్రదమన్నారు. కార్తీక మాసం ప్రారంభం నుండి ఆకాశదీపం వెలిగించడం ముఖ్యమైన ఆచారమన్నారు. కార్తీక సోమవారాలలో శివుడిని ప్రత్యేకంగా పూజిస్తారు. శివాలయాలలో లేదా ఇంట్లో శివలింగానికి అభిషేకం చేసి, దీపాలు వెలిగించి, శివ నామాలు జపిస్తారని చెప్పారు. గృహిణులు, యువతులు తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే సకల శుభాలు లభిస్తాయన్నారు. కార్తీక మాసంలో ఉసిరి, పిండి దీపాలు వెలిగించడం కూడా ఒక ప్రత్యేక ఆచారమని చెప్పారు. కార్తీక మాసం సందర్భంగా మండలంలోని శివాలయంలతో పాటు అన్ని దేవస్థానలో భక్తులు పూజలు నిర్వహించారు.గురువారంతో కార్తీక మాసం ముగింపు అయినది అని పూజారులు తెలిపారు.

## పులివెందులలో నీటి సమస్యల పరిష్కారానికి జలవనరుల శాఖ మంత్రికి జోగిరెడ్డి వినతి





**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ప్రాంత రైతాంగం మరియు ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడుని కలిశారు. గురువారం అమరావతి సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో, జోగిరెడ్డి పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న సాగునీటి మరియు తాగునీటి ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సాగునీటి జలాలను సకాలంలో విడుదల చేయడం ద్వారానే అక్కడి రైతాంగాన్ని ఆదుకోగలమని వివరించారు. కాలువల మరమ్మతులు, నీటి పారుదల వ్యవస్థలోని అడ్డంకులను తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చూడాలని కోరారు. అనంతరం, మారెడ్డి జోగిరెడ్డి జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ బి. శ్యామ్ ప్రసాద్ ని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. సాంకేతికంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ఈఎన్‌సీ గారికి వివరించి, పులివెందులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై మంత్రి ,అధికారులు సానుకూలంగా స్పందించారని, అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జోగిరెడ్డి తెలిపారు.

## పిల్లల్లో న్యూమోనియాను సకాలంలో గుర్తించాలి






**కడప టౌన్, మేజర్ న్యూస్:-** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గారు డాక్టర్ కే. నాగరాజు గ అధ్యక్షతన, డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు సాన్స్ ప్రోగ్రాం పై ఒరియంటేషన్ ట్రైనింగ్ జరిగినది. సాన్స్ అనగా నిమోనియాను విజయవంతంగా తటస్తం చేయడానికి సామాజిక అవగాహనా. ఈ అవగాహన వలన పిల్లలలో న్యూమోనియాను తగ్గించడానికి ఉద్దేశించబడినది. ప్రతి సంవతత్సరం నవంబర్ 12 వ తేదీ నుండి ఫిబ్రవరి 28 వరకు జరుగుతుంది. నిమోనియా లక్షణాలను త్వరగా గుర్తిస్తాం-పిల్లల బాల్యాన్ని ఊపిరి పీల్చుకోనిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలని, న్యూమోనియా లక్షణాలు దగ్గు, జలుబు, ఊపిరి తీసుకోలేకపోవడం ఉంటాయని డాక్టర్ ఉమామహేశ్వరాకుమార్ తెలిపారు. తరువాత డాక్టర్ ఖలీఫ్ చిన్నపిల్లల వైద్యులు మాట్లాడుతూ పిల్లలలో న్యూమోనియా తీవ్రంగా ఉన్నపుడు ఆంటిబయోటిక్స్ ఎంత మోతాదులో తీసుకోవాలి, న్యూమోనియా రకాలు గురించి వివరించారు. ఈ సమావేశం లో ఎయిడ్స్ %డ% లెప్రసీ డాక్టర్ రవి బాబు, చిన్నపిల్ల డాక్టర్ డాక్టర్ ఖలీల్, ఆర్.బి.స్.కె. డాక్టర్ ప్రవీణ్ వైద్యాధికారులు, హెచ్. ఈ. ఈ. ఓ. రమణమ్మ, యూ.ఐ.పి. మునిరెడ్డి, సి.హెచ్.ఓ. రాధాకృష్ణారెడ్డి, డీప్యూటీ.హెచ్.ఈ.ఓ కుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి పాల్గొన్నారు.

## తిప్పతీగతో లాభాలు ఎన్నెన్నో.. అమృతవల్లి అని దీనికి మరో పేరు

**లింగాల మేజర్‌న్యూస్:-** తిప్పతీగ గురించి చాలామంది పెద్దలకు తెలుసు కానీ ఈ తిప్పతీగకు మరో పేరు అమృతవల్లి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం ఈ మొక్కకు అమృతవల్లి అని పేరు ఎలా వచ్చింది అంటే ఒకప్పుడు, ఒక అడవిలో ఒక మహర్షి నివసించేవాడు. ఆయనకి ఒక వ్యాధి తో బాధపడుతుండేవాడు అప్పుడు ఆయనకు ఒక చెట్టు కనిపించింది, దానిని ఆశ్రయించి ఆయన దానిని దీనిని తర్వాత కొన్ని రోజులకు ఆయనకు ఆరోగ్యం మెరుగుబడింది అప్పుడు ఆయన ఆ మొక్క పేరు అమృతవల్లి" అని పిలిచారు, అంటే "అమరత్వం ఇచ్చే తల్లి అని అర్థం. అప్పటినుంచి తిప్పతీగను అమృతవల్లిని కూడా పిలుస్తుంటారు అని పెద్దలు అంటుంటారు. పూర్వం పెద్దలు జ్వరం వస్తే ఏ హాస్పిటల్ కి వెళ్ళరు ఈ తిప్పతీగ ఔషధం ఈ తిప్పతీగ మరియు ఆకులో అనేక వైద్య ప్రయోజనాలను కలిగి ఉంది, వాటిలో అతి ముఖ్యమైనవి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది తిప్పతీగ "రసాయన" మొక్కగా పరిగణించబడుతుంది, అనగా శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. జ్వరాలను తగ్గిస్తుంది: ఇది జ్వరాలకు ఒక అద్భుతమైన మందు. జ్వరం వస్తే, ఇది చాలా తేలికపాటి



జ్వరంగా మారుతుంది. షుగర్,మరియు బిపి,ఉన్న వాళ్ళు కూడా ఉదయాన్నే పడగడుపున నాలుగు ఆకులు శుద్ధిచేసి ఒక గ్లాస్ నీటిలో ఉడికించి ఆ నీటిని సేవిస్తే ఎంతో ఫలితం ఉంటుందని పెద్దలు అంటారు. అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది: తిప్పతీగ లో చేదు, పొగరు, జిగురు, కలిగి ఉంటుంది. మధుమేహ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది: ఒక అధ్యయనం ప్రకారం, తిప్పతీగ కాండం బోలు ఎముకల వ్యాధి నివారణలో సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల, తిప్పతీగ ఒక అద్భుతమైన ఔషధ మొక్క అని పెద్దలు అంటూ ఉంటారు.